# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 261 | వరంగల్ | గురువారం, 16 జులై 2026 | పేజీలు : 02


# పార్టీ నిర్ణయం మేరకు పనిచేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో V కన్వెన్షన్ హాల్ లో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అంటే ప్రతి ఒక్కరూ కచ్చితంగా జాతీయ పార్టీ నిర్ణయం మేరకు కచ్చితంగా పార్టీ నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. SIR పాములను బిఎల్ఏ లు సక్రమంగా పని చేయాలని, ఫారం నింపి BLO కి అందజేయాలని వాటిని చెక్ చేసుకుని ఏమన్నా సమస్యలు ఉంటే శక్తి కేంద్ర ఇన్చార్జి గాని, BLA వన్ కి గానీ సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,ST మోర్చ



జిల్లా అధ్యక్షుడు లకావత్ రవి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడు,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, పూజారి మహేష్,మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, మామిండ్ల వెంకన్న, మండల కార్యదర్శి బోనగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు దేవసాని కృపాకర్, పొలాస శ్రీనివాస్, వేమునూరి శ్రీనివాస్, లకావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.




# ఓటరు నమోదు ప్రక్రియలో వేగం పెంచండి

## సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓటరు నమోదు, సవరణలు, కొత్త పేర్ల చేర్పు కోసం వచ్చిన ప్రజలకు అవసరమైన ఫారాలను నింపడంలో సహాయపడటమే కాకుండా, వారికి ప్రక్రియపై అవగాహన కల్పించారు.

సౌకర్యార్థం

### గ్రామపంచాయతీకి మార్పు

స్థానిక బొమ్మిశెట్టి కాలనీ, మసీదు బజార్, బస్టాండ్ ఏరియా, బిసి హాస్టల్ ప్రాంతాల ప్రజలు బొడ్రాయి వరకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని గమనించిన సర్పంచ్, ప్రజల సౌకర్యార్థం గురువారం నుంచి ఓటరు నమోదు ప్రక్రియను గ్రామపంచాయతీ కార్యాలయంలోనే చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని కీలక సూచనలు చేశారు. ఓటరు నమోదుకు సంబంధించి సర్ (SIR) ఫారాలను జూలై 24లోపు తప్పనిసరిగా అందజేయాలి. ఆ గడువులోపు సమర్పించకపోతే ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

భారతీయ పౌరుడిగా ఒకే చోట ఓటు కలిగి ఉండటం బాధ్యత అని, రెండు చోట్ల ఓట్లు ఉండటం సరైన పద్ధతి కాదని ఆమె స్పష్టం చేశారు. తక్కువ సమయం మాత్రమే ఉన్నందున, ప్రజలందరూ వెంటనే గ్రామపంచాయతీకి వచ్చి బీఎల్ఓ (BLO)లకు ఫారాలను అందజేసి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), 10వ వార్డు సభ్యులు నెమురుగొమ్ముల శ్రీనివాసరావు,, గ్రామపంచాయతీ సిబ్బంది గాదేపాక పరంజ్యోతి, జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్వో లకు తేనేటి విందు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఓటర్ జాబితాలో నిమగ్నమైన బిఎల్ఓ లకు పాలకుర్తి చెందిన జీడి నరేందర్ సొంత డబ్బులతో తేనెటీ విందు ఇచ్చారు. పాలకుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న (SIR) ఓటర్ల జాబితా కార్యక్రమంలో బొడ్రాయి దగ్గర ఓటర్ల ఫారంలు నింపుతున్న (BLA)లకు, ఓటర్లకు కనీసం తాగడానికి నీళ్లు లేక గ్రామపంచాయతీ తరపున కూడా ఎవరు పట్టించుకోకపోవడంతో సొంత డబ్బులతో జీడి. నరేందర్ ( BLA) వాటర్ బాటిల్స్, చాయ్ ,బిస్కెట్స్ పంపిణీ చేసి, తన ఉదార భావాన్ని చాటుకున్నాడు.





# ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు

**పాలకుర్తి వాణి, రాయపర్తి/ పెద్ద వంగర :** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి, పెద్దవంగర, మండలాల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ SIR ఏజెంట్ల ఇన్చార్జి ధరావత్ సురేష్‌నాయక్ విస్తృతంగా పర్యటించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన SIR కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులతో కలిసి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలంలోని కొలనుపల్లి, తిరుమలాయపాలెం, పెద్దవంగర మండలంలోని గంటలకుంట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో సమావేశమై SIR కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్రంగా అవగాహన కల్పించారు.




# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** యూత్ ఫర్ సేవ హైదరాబాద్ వారి సహకారంతో పాలకుర్తి మండలం మల్లంపల్లి హై స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ ల ను సర్పంచ్ పోశాలవెంకన్న పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే అనిత,ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ యువకులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341